


# News Letter

## FOR THE MONTH OF FEB 2026

### About

Welcome to our monthly newsletter, your go-to source for all the latest updates and happenings across our college. Each issue is packed with exciting news and highlights from various departments, showcasing the vibrant activities and achievements of our students and faculty.

In this edition, you'll find detailed coverage of departmental events, college-wide celebrations, and special days that brought our community together. From academic seminars and workshops to cultural festivals and sports competitions, we capture the essence of our dynamic campus life.



**Dr.P.Latha**
Principal

### MEMBERS:

- Smt.M.Shanthi Ham
- Dr.P.Trinadha Rao
- Smt.A.Pavitra
- Sri.P.Dilleswara Rao
- Dr.G.Pooja Bharadwaj
- Sri.T.Trinadha Rao
- D.Laxmi Thanuja

| DATE | EVENT |
|---|---|
| 2/2/2026 | STAFF MEETING |
| 3/2/2026 | CAMPAIGNING AT KOTABOMMALI |
| 4/2/2026 | OPEN DAY |
| 4/2/2026 | BURRAKADHA ON THE AWARENESS OF HIV |
| 4/2/2026 | MY BHARAT BUDGET QUEST 2026 |
| 5/2/2026 | ANTI DRUGS CAMPAIGN ON SOCIAL MEDIA IN THE OFFICAL EAGLE APP |
| 6/2/2026 | PRINCIPAL INTERACTION WITH PARENTS |
| 9/2/2026 | STUDENT AWARDED BEST DIRECTOR - KSHANAM MATTU SHORT FILM |
| 12/2/2026 | STAFF MEETING |
| 13-02-2026 | 147TH BIRTH ANNIVERSARY OF SMT SAROJANI NAIDU |
| 14-02-2026 | NATIONAL DEWARMING DAY |
| 16-02-2026 | AI SASSAKT PLEDGE DONE BY ALL THE STAFF AND STUDENTS |
| 21-02-2026 | SASA PLEDGE AND HUMAN CHAIN |
| 21-02-2026 | INTERNATIONAL MOTHER LANGUAGE DAY |
| 21-02-2026 | GUEST LECTURE BY Dr.G.RAVI KUMAR AT GDC THOGARAM |
| 22-02-2026 | ORIENTATION SESSION ON THE APPLICATIONS OF AI - FDP BY CCE |
| 25-02-2026 | MEMBER - AFFILIATION TEAM NEW GDC KOTABOMMALI |
| 25-02-2026 | BOOK RELEASE - ARTIFICIAL INTELLIGENCE BY PRINCIPAL |
| 26-02-2026 | AWARENESS PROGRAMME ON SANKALPAM |
| 27-02-2026 | ESSSAY WRITING & ONLINE QUIZ COMPETITION - SCIENCE DAY CELEBRATIONS |
| 28-02-2026 | NATIONAL SCIENCE DAY CELEBRATIONS |

# General Staff Meeting

A Staff Meeting was conducted in the college premises under the guidance of the Principal to discuss academic progress and institutional development. Important issues regarding syllabus completion, examination schedules, and student performance were reviewed.





# CAMPAIGNING AT KOTABOMMALI

An awareness campaigning programme was successfully conducted at Government Junior College Kotabommali to motivate students towards higher education and career opportunities.

Faculty members interacted with students and explained various degree courses, skill programs, and scholarship facilities.






# OPEN DAY

The Open Day Programme was organized in the college campus to showcase academic activities and departmental achievements. Students and parents visited various departments and interacted with faculty members to understand courses and facilities.










# BURRAKADHA ON THE AWARENESS OF HIV

A Burra Katha programme was organized in the college campus to create awareness on HIV and AIDS among students.  Through traditional storytelling and engaging performances, important messages on prevention, testing, and stigma reduction were conveyed.






# MY BHARAT BUDGET QUEST 2026

The "My Bharat Budget Quest" programme was conducted to create awareness among students about the Union Budget and its impact on the nation's development. Participants actively engaged in discussions and quiz activities to understand government policies and financial planning.

The event encouraged students to develop economic awareness and responsible citizenship.






# ANTI DRUGS CAMPAIGN ON SOCIAL MEDIA IN THE OFFICAL EAGLE APP

An Anti-Drugs Campaign was launched on social media through the official Eagle App to create awareness among youth about the harmful effects of drug abuse. Informative posts, videos, and messages were shared to promote a healthy and drug-free lifestyle. The initiative received positive engagement and encouraged students to take a strong stand against substance abuse.






# PRINCIPAL INTERACTION WITH PARENTS

The Principal interacted with parents in a constructive meeting to discuss students' academic progress and overall development. Key issues regarding attendance, discipline, and performance were reviewed, and valuable suggestions were shared. The interaction strengthened the parent–institution partnership and ensured collective support for students' success.






# STUDENT AWARDED BEST DIRECTOR - KSHANAM MATTU SHORT FILM

A student of the institution has been honored with the Best Director Award for the short film Kshanam Mattu. The achievement highlights the student's creativity, leadership, and excellence in filmmaking.
The college congratulates the awardee for bringing pride and recognition to the institution through this remarkable accomplishment.





# STAFF MEETING

A Staff Meeting was conducted in the college premises under the guidance of the Principal to discuss academic progress and institutional development. Important issues regarding syllabus completion, examination schedules, and student performance were reviewed.





# 147TH BIRTH ANNIVERSARY OF SMT SAROJANI NAIDU

The birth anniversary of Sarojini Naidu was observed with great respect and enthusiasm in the institution. Floral tributes were offered, and speakers highlighted her contributions to India’s freedom movement and her literary excellence as the “Nightingale of India.” The programme inspired students to uphold her values of patriotism, courage, and dedication to the nation






# NATIONAL DEWORMING DAY

National Deworming Day was observed in the institution to promote health and hygiene among students. Awareness was created about the importance of deworming to prevent parasitic infections and ensure proper growth and well-being. The programme encouraged students to maintain cleanliness and adopt healthy habits for a disease-free life.





# AI SASSAKT PLEDGE DONE BY ALL THE STAFF AND STUDENTS

The AI Sashakt Pledge was solemnly taken by all the staff and students to promote responsible and ethical use of Artificial Intelligence. The initiative, supported by MyGov, aims to create awareness about safe and inclusive AI practices.












# SASA PLEDGE AND HUMAN CHAIN

The SASA Pledge was administered to all staff and students to reaffirm their commitment towards social awareness and responsible citizenship. A human chain was formed on the campus to symbolize unity, solidarity, and collective responsibility.






# INTERNATIONAL MOTHER LANGUAGE DAY

International Mother Language Day was celebrated with great enthusiasm to highlight the importance of linguistic diversity and cultural heritage. Students participated in speeches and cultural activities, paying tribute to UNESCO for promoting this global observance.






# GUEST LECTURE BY Dr.G.RAVI KUMAR AT GDC THOGARAM

A Guest Lecture was delivered by Dr. G. Ravi Kumar at Government Degree College Thogaram on the occasion of Telugu Bhasha Dinotsavam. The speaker highlighted the richness, history, and literary heritage of the Telugu language and its importance in preserving cultural identity.





# ORIENTATION SESSION ON THE APPLICATIONS OF AI - FDP BY CCE

An Orientation Session on the Applications of Artificial Intelligence was organized as part of the Faculty Development Programme (FDP) by Commissionerate of Collegiate Education.

The session focused on practical AI tools, innovative teaching methodologies, and integrating technology into classroom practices.






# MEMBER - AFFILIATION TEAM NEW GDC KOTABOMMALI


The Member–Affiliation Team visited the New Government Degree College, Kotabommali, to review academic and infrastructural facilities.
The team inspected classrooms, laboratories, library resources, and administrative records as part of the affiliation process.






# BOOK RELEASE - ARTIFICIAL INTELLIGENCE BY PRINCIPAL

The book titled Artificial Intelligence was formally released by the Principal in a special programme held on the college campus.
The Principal appreciated the efforts of the author and highlighted the importance of AI in modern education and research.
The event inspired students and faculty to explore emerging technologies and enhance their knowledge in the field of Artificial Intelligence.






# AWARENESS PROGRAMME ON SANKALPAM

An Awareness Programme on Sankalpam was conducted by the Police Department to educate students on social responsibility and lawful behavior. Police officials addressed the gathering, highlighting the importance of discipline, cyber safety, and community cooperation. The programme encouraged students to take a firm pledge towards maintaining peace, safety, and responsible citizenship.






# ESSSAY WRITING & ONLINE QUIZ COMPETITION - SCIENCE DAY CELEBRATIONS

As part of Science Day Celebrations, an Essay Writing and Online Quiz Competition was organized to encourage scientific temper among students. Participants enthusiastically showcased their knowledge, creativity, and analytical skills on various scientific topics.





# NATIONAL SCIENCE DAY CELEBRATIONS

National Science Day was celebrated with great enthusiasm to commemorate the discovery of the Raman Effect by C. V. Raman. Various activities such as seminars, quizzes, and exhibitions were conducted to promote scientific temper among students. The celebrations inspired young minds to develop curiosity, innovation, and a spirit of research in the field of science.






# PRESS CLIPS

మీ24న్యూస్ | నరసన్నపేట
మండల వార్త

## నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓపెన్ డే కార్యక్రమం



**మీ24న్యూస్, ఫిబ్రవరి - 04** నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026-2027 విద్యా సంవత్సరానికి సంబంధించి నూతన ప్రవేశాల కోసం ఓపెన్ డే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. లత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కళాశాలలో అందిస్తున్న యూజీ, పీజీ కోర్సుల వివరాలను విద్యార్థులకు విపులంగా వివరించారు. అలాగే కళాశాలలో ఉన్న లైబ్రరీ, జిమ్, కంప్యూటర్ ల్యాబ్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, లాంగ్వేజ్ ల్యాబ్‌లు, వెయిటింగ్ హాల్స్, ప్లే గ్రౌండ్ వంటి మౌలిక వసతులపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలతో పాటు ఇతర కళాశాలల నుంచి సుమారు 200 మంది విద్యార్థులు సందర్శించినట్లు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. శాంతి హేమ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని ఓపెన్ డే కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

వేగవంతమైన **నరసన్నపేట మండల వార్తల** కోసం డౌన్లోడ్ మీ24న్యూస్(Mee24News) యాప్




## నరసన్నపేట: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

నరసన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రక్రియ ప్రారంభించామని ప్రిన్సిపల్ డాక్టర్ పెద్దాడ లత తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ స్థానిక డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అన్ని విభాగాలలో పూర్తిస్థాయిలో విద్యను అందించే దిశగా అవకాశాలు ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. ఈ క్రమంలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరానికి గాను దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు.

వాస్తవాలు వెలుగులోకి...
త్రిలోక గూఢచారి
తెలుగు దినపత్రిక
సంపుటి : 01 సంచిక: 03 పేజీలు: 4 రూ.1
ఎడిటర్ : జయవర్ధన్.బి 09-02-2026 సోమ వారం

## సిక్కోలు లఘు చిత్రోత్సవం
### నరసన్నపేట డిగ్రీ కళాశాల విద్యార్థుల ఘన విజయం



శ్రీకాకుళం , ఫిబ్రవరి 08 , త్రిలోక గూఢచారి:

ఇటీవల నిర్వహించిన "సిక్కోలు లఘు చిత్రోత్సవం" లో మా కళాశాల విద్యార్థులు రూపొందించిన మత్తు పదార్థాలపై అవగాహన కల్పించే లఘుచిత్రం విశేష విజయాన్ని సాధించింది. మొత్తం 64 లఘుచిత్రాల మధ్య జరిగిన పోటీలో మా కళాశాల విద్యార్థులు రూపొందించిన ఈ షార్ట్ ఫిలిం ప్రథమ బహుమతితో పాటు ఉత్తమ దర్శకుడు బహుమతిను కూడా కైవసం చేసుకుంది. ఈ లఘుచిత్రానికి దర్శకుడిగా కే. నితిన్, నటుడిగా భారత్, కథా రచయితగా జ్యోత్స్న అద్భుత ప్రతిభను కనబరిచి న్యాయనిర్ణేతల ప్రశంసలు అందుకున్నారు. మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై సమాజానికి చైతన్యం కలిగించేలా రూపొందిన ఈ చిత్రం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మా కళాశాల ప్రిన్సిపాల్ డా. పి లత విజేతలైన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి, వారి కృషి, నిబద్ధతను ప్రశంసించారు. అలాగే కళాశాల అధ్యాపకులు కూడా విద్యార్థుల ప్రతిభపై గర్వం వ్యక్తం చేశారు.



అనంతరం ఆ లఘుచిత్రాన్ని కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు కలిసి వీక్షించి, విద్యార్థులకు ఘన అభినందనలు తెలిపారు.

ఈ విజయం మా కళాశాలకు గర్వకారణమని, భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి సృజనాత్మక ప్రయత్నాలు చేయాలని ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు విద్యార్థులను ప్రోత్సహించారు.

సాక్షి

## ఘనంగా సిక్కోలు లఘు చిత్రోత్సవ పోటీలు

**శ్రీకాకుళం కల్చరల్:** సిక్కోలు కళలకు పుట్టినిల్లు వంటిదని, సినీరంగంలో సిక్కోలు మార్కును చూపించేలా యువత ఎదగాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. నగరంలోని బాపూజీ కళామందిర్‌లో ఆదివారం పీకే ఎంటర్‌టైన్‌మెంట్స్ ఆధ్వర్యంలో సిక్కోలు లఘు చిత్రోత్సవ పోటీల బహుమతి ప్రదానోత్సవం జరిగింది. ఉత్తమ షార్ట్ ఫిలింగా నరసన్నపేటకు చెందిన జీడీసీ కూన క్రియేషన్స్ నిర్మించిన 'క్షణం మత్తు'కు మొదటి బహుమతి, లయ క్రియేషన్స్ బెందాళం రాజేష్ నిర్మించిన 'నమ్మక ద్రోహం'కు ద్వితీయ బహుమతి, జేసీ క్రియేషన్స్ శ్రీనివాస్ నిర్మించిన 'దుఃఖం'కు తృతీయ బహుమతి లభించింది. వీరికి వరుసగా రూ.15వేలు, రూ.10వేలు, రూ.5వేలు చొప్పున నగదు బహుమతులు అందించారు. నోటిఫికేషన్, సంతోషమేనా నాన్న, డ్రగ్స్ వద్దు–జీవితమే ముద్దుకు కన్సోలేషన్ బహుమతులు లభించాయి. పార్టిసిపేషన్ కింద మత్తు, సింహాగర్జనకు సర్టిఫికెట్, షీల్డ్ అందించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పోకతోట సింహాచలం, రచయిత అట్టాడ అప్పలనాయుడు, మోహన్ శ్రీవత్స, పుక్కళ్ల రాజేంద్ర, సంయుక్త, గంజి ఎజ్రా, పీకే ఎంటర్ టైన్‌మెంట్ నిర్వాహకులు ప్రసాద్, కీర్తి తదితరులు పాల్గొన్నారు.




విజేతలతో నిర్వాహకులు

09/02/2026 | Srikakulam | Page : 9
Source : https://epaper.sakshi.com/




**నరసన్నపేట: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంకల్పం అవగాహన**

నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం సంకల్పం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యువత మత్తు పదార్థాలకు, సైబర్ నేరాలకు దూరంగా ఉండడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని ప్రిన్సిపల్ డాక్టర్ లత తెలిపారు. విద్యార్థులు నేరాలకు దూరంగా ఉంటూ, భవిష్యత్తుపై అకుంఠిత దీక్షతో శ్రమించాలని ఎస్సై బి. గణేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శాంతిహెమ్, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




**విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి: SI**

తల్లిదండ్రుల కష్టానికి ప్రతిఫలంగా విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నరసన్నపేట ఎస్సై బి. గణేష్ పిలుపునిచ్చారు. గురువారం నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన సంకల్పం కార్యక్రమంలో ఆయన విద్యార్థులతో ముచ్చటించారు. పిల్లల చదువు కోసం తల్లిదండ్రులు ఎన్నో త్యాగాలు చేస్తున్నారని, వారి ఆశయాలను నెరవేర్చాల్సిన బాధ్యత విద్యార్థులపైనే ఉందని ఆయన హితవు పలికారు.

మీ 24 న్యూస్ | **నరసన్నపేట** మండల వార్త

## నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'సంకల్పం' కార్యక్రమం




**మీ24న్యూస్, ఫిబ్రవరి - 26** నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో 'సంకల్పం' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. లత ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతో పాటు సామాజిక బాధ్యతలను గుర్తుంచుకోవాలని సూచించారు. యువత సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. పోలీసు శాఖ చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో చైతన్యం కల్పిస్తాయని తెలిపారు. అనంతరం ఎస్సై బి.గణేష్ మాట్లాడుతూ, యువత చట్టాలను గౌరవించి బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని కోరారు. సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. శాంతి హేమ్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వేగవంతమైన **నరసన్నపేట మండల వార్తల** కోసం డౌన్లోడ్
**మీ24న్యూస్(Mee24News)** యాప్

మీ 24 న్యూస్ | **నరసన్నపేట** మండల వార్త

## ఘనంగా సరోజినీ నాయుడు జయంతి...విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహణ



**మీ24న్యూస్, ఫిబ్రవరి - 13** నరసన్నపేట : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం సరోజినీ నాయుడు జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.లత అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...,సరోజినీ నాయుడు దేశభక్తి,సాహిత్య ప్రతిభతో భారతదేశానికి ప్రత్యేక గౌరవాన్ని తెచ్చిపెట్టిన మహనీయురాలని అన్నారు.మహిళా సాధికారతకు ఆమె చేసిన కృషి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు.విద్యార్థులు ఆమె జీవితం,ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని సూచించారు.అనంతరం వైస్ ప్రిన్సిపాల్ & ఆంగ్ల విభాగాధిపతి డా.శాంతి హేమ్ మాట్లాడుతూ, "భారత కోకిల"గా పేరుపొందిన సరోజినీ నాయుడు కవిత్వం ద్వారా దేశభక్తి భావాలను ప్రజల్లో రగిలించారని తెలిపారు.ఆమె సాహిత్య కృషి మరియు స్వాతంత్ర్య సమరంలో పోషించిన పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా "Breaking Barriers... How Sarojini Nayudu Inspires Young Women to Lead" అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించారు.పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆమె నాయకత్వ లక్షణాలు, ధైర్యసాహసాలు,మహిళా సాధికారతకు చేసిన సేవలను వివరించారు.పోటీలో ప్రతిభ కనబర్చిన విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**- RAGHUNADHA RAO**

వేగవంతమైన **నరసన్నపేట మండల వార్తల** కోసం డౌన్లోడ్
**మీ24న్యూస్(Mee24News)** యాప్




4 కోట్ల మంది భారతీయుల విశ్వాసం Lokal App

## నరసన్నపేట: డిగ్రీ కళాశాలలో సరోజిని నాయుడు జయంతి వేడుకలు

భారత తొలి మహిళా గవర్నర్, భారత కోకిల సరోజినీ నాయుడు జయంతి వేడుకలను నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పెద్దాడ లత ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సరోజిని నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె మహిళా స్వాతంత్ర సమరయోధురాలిగా దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఆదర్శనీయురాలు సరోజినీ నాయుడు

నరసన్నపేట, న్యూస్‌టుడే: భారత కోకిల సరోజినీ నాయుడు ఆదర్శనీయురాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పి. లత పేర్కొన్నారు. కళాశాలలో శుక్రవారం ఆమె జయంతి సందర్భంగా నివాళులర్పించారు. వైస్ ప్రిన్సిపల్ శాంతి హేమ్, అధ్యాపకులు నాగరాజు, అన్నాజీరావు, రవికుమార్ పాల్గొన్నారు.




## నరసన్నపేట: విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు నులిపురుగుల మాత్రలను మంగళవారం పంపిణీ చేశారు. ఆరోగ్యానికి పరిశుభ్రత, మంచి ఆహారం అతి ముఖ్యమని ప్రిన్సిపల్ డాక్టర్ పెద్దాడ లత అన్నారు. జాతీయ డీ వార్మింగ్ డే సందర్భంగా స్వయంగా విద్యార్థులతో మాత్రలు మింగించారు. నులిపురుగులతో రక్తహీనత ఏర్పడుతుందని తెలియజేశారు. ప్రతి

Praja App లో నన్ను ఫాలో అవ్వండి




తొగరాం డిగ్రీ కళాశాలలో మాతృ భాషా దినోత్సవం

ఆముదాలవలస ఫిబ్రవరి 21.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల తొగరాం తెలుగు విభాగం ఆధ్వర్యంలో మాతృ భాషా దినోత్సవాన్ని ఘనంగా శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథి నరసన్న పేట...

...Praja App లో మరింత చదవండి

Gurugubelli Prasadarao

మీ 24 న్యూస్ | నరసన్నపేట
మండల వార్త

## నరసన్నపేటలో డీ వార్మింగ్ డే నిర్వహణ



**మీ24న్యూస్, ఫిబ్రవరి - 17** నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం డీ వార్మింగ్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండాజోల్ మాత్రలను స్థానిక వైద్య ఆరోగ్య శాఖ ప్రతినిధులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. లత మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని, ప్రభుత్వం చేపట్టే ఆరోగ్య కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. శాంతి హేమ్ మాట్లాడుతూ నులిపురుగుల నివారణకు తీసుకునే జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## తొగరాం డిగ్రీ కళాశాలలో ఘనంగా

# మాతృ భాషా దినోత్సవం

శ్రీసూర్య, ఆమదాలవలస : శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో మాతృ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథిగా పాల్గొన్న నరసన్నపేట డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకులు డా జి రవికుమార్ మాట్లాడుతూ భావ వ్యక్తీకరణకు మాతృ భాష బలీయమైన పాత్ర పోషిస్తుందని ముఖ్యంగా తెలుగు భాష ప్రపంచ భాషలలో కల్లా అద్వితీయమైనదని కొనియాడారు. ఉన్న భాషలలో తేటతెల్లని తెలుగు అత్యంత ప్రాధాన్యత, ప్రాచుర్యం పొందింది అని తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు వావిలపల్లి అచ్యుతరావు మాట్లాడుతూ తెలుగు భాష, చరిత్ర, వైభవం గురించి విశదీకరించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి రామారావు మాట్లాడుతూ భాష ద్వారా ప్రపంచాన్నే ఆకర్షించే శక్తి తెలుగు భాష ద్వారా రుజువు అయిందని తెలిపారు. మాతృభాష



బాంధవ్యాలను బలీయం చేస్తుందని, పాశ్చాత్య భాషా మరియు ఉద్యోగం నైపుణ్యాలు మాతృభాష ద్వారానే నెరవేరుతాయని ఐక్యూఏసీ సమన్వయకర్త డాక్టర్ డి పైడితల్లి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బి శ్రీనివాస్ రావు, ఆర్ చంద్రశేఖర్, టీ సీతారాం, ఎం హారిక, డి మహేశ్వరి, టి శ్రీనివాస్ రావు , వి శ్రీనివాసరావు, వై రమణమూర్తి, బి రవిబాబు, ఆర్ చంద్ర శేఖర్, పి. క్రిష్ణ, అప్పలనాయుడు తదితర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సూర్య
22 Feb 2026 - Page 15

మీ24న్యూస్ | నరసన్నపేట
మండల వార్త

## మాతృభాష పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : ప్రిన్సిపాల్ డా. పి.లత



**మీ24న్యూస్, ఫిబ్రవరి - 23** నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం తెలుగు విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. లత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాతృభాష మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతిబింబమని, తెలుగు భాష పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులు తమ మాతృభాషపై గౌరవం పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం తెలుగు విభాగాధిపతి డా. జి. రవికుమార్ మాట్లాడుతూ తెలుగు భాష గొప్పతనం, ప్రాచీనతపై విద్యార్థులకు వివరించారు. భాషా అభివృద్ధికి యువత ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. పి. అన్నాజిరావు, వాసుదేవరావు, ఉమామహేశ్వరరావు, భోగేశ్వరరావు, లైబ్రేరియన్ డి. ఆనందరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేగవంతమైన **నరసన్నపేట మండల వార్తల** కోసం డౌన్లోడ్
**మీ24న్యూస్(Mee24News)** యాప్

## డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర



**నరసన్నపేట ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్** :నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర', కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. వ్యర్థ పదార్థాల నిర్వహణ, నియంత్రణ సద్వినియోగంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల పరిసరాలు, తరగతి గదులు, లేబరేటరీలలో విద్యార్థులందరూ పరిశుభ్రత పాటించాలని, చెత్తను బాధ్యతతో పారవేయాలని, ప్రిన్సిపల్ పెద్దాడ లత అన్నారు. ప్రజలు ప్యాకింగ్ లేని వస్తువుల్ని కొనుగోలు చేయాలని, చెత్తను తడి చెత్త పొడి చెత్తగా వేరు చేసి రీసైక్లింగ్ జరిగే డంపింగ్ యార్డ్ తరలించాలని ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి కె. నాగరాజ్ అన్నారు. గృహాల నుండి సేకరించిన వ్యర్థాలు, కూరగాయలు, పండ్ల వ్యర్థాలతో కాంపోస్టు ఎరువు తయారు చేసి భూసారాన్ని పెంచాలని అధ్యాపకులు అన్నాజీ రావు అన్నారు. అనంతరము స్వచ్ఛాంధ్రా ప్రతిజ్ఞను విద్యార్థులతో చేయించారు. కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.




## డిగ్రీ కళాశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం

నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని కల్పించడం, 'కారణం - ఫలితం' పట్ల సహ సంబంధాన్ని తెలియజేయడమే ఈరోజు ప్రత్యేకత అని వైస్ ప్రిన్సిపల్ శాంతి హేమ్ అన్నారు. సైన్స్ అభివృద్ధితో మానవాళి ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం లభించిందని భౌతిక శాస్త్ర అధ్యాపకులు ఢిల్లేశ్వరరావు అన్నారు. అధ్యాపకులు విద్యార్థులు ఉన్నారు.

*Thank You*